www.aksharadarbar.com
గురువారం 11, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 135 | పేజీలు : 05 | వెల : 05

పచ్చదనం పెంపులో ప్రజలకు ప్రోత్సాహం

- రాష్ట్ర అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో వన మహోత్సవం
- మొక్కలు నాటిన మంత్రి, మేయర్, కలెక్టర్

03

ప్రేమోన్మాదం

- ఇద్దరిని బలి తీసుకున్న పగ
- తల్వార్ తో దాడి

తీవ్రంగా గాయపడిన మదన్ లాల్, దీపిక

హత్యకు గురైన దంపతులు శ్రీనివాస్, సుగుణ (ఫైల్)

నిందితుడు నాగరాజు

- ప్రియురాలి తల్లిదండ్రులు మృతి
- గాయపడిన ప్రియురాలు, ఆమె సోదరుడు
- ఆసుపత్రిలో ఆ ఇద్దరికి చికిత్స
- స్థానికుల నుంచి తప్పించుకుని ఓ స్కూల్లోకి నిందితుడు
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అర్ధరాత్రి ఉలిక్కిపడిన 16 చింతల తండా
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని తండావాసుల డిమాండ్

పగ ఇద్దరిని బలి తీసుకుంది. ప్రేమోన్మాది చేతిలో దంపతులు దారుణ హత్యకు గురి కాగా ప్రియురాలు, ఆమె సోదరుడు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంచలనం సృష్టించిన ఈ సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని 16 చింతల తండాలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. తండాకు చెందిన బానోతు శ్రీనివాస్(40), సుగుణ(35) దంపతుల కూతురు దీపిక, కుమారుడు మదన్ లాల్ ఉన్నారు. కూతురు దీపిక మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు(బన్ని)ని ప్రేమించి గత నవంబర్ లో కులాంతర వివాహం చేసుకుంది. ఆ తర్వాత జనవరిలో విడిపోయారు. అప్పటి నుంచి నాగరాజు ఈ కుటుంబంపై పగ పెంచుకొని ఈ దారుణానికి ఒడిగట్టాడు. 16 చింతల తండా గ్రామంలో దంపతుల జంట హత్య జరగడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. –అక్షర దర్బార్, నర్సంపేట/చెన్నారావుపేట

03

కబ్జా చెరలో కాలువ !

- కనుమరుగవుతున్న ఎస్సారెస్పీ డీబీఎం- 30 కెనాల్
- నగరం నడిబొడ్డున రూ.కోట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణ
- ఆరేపల్లి శివారులో డెవలపర్స్ ఏకంగా 23 గుంటలు కబ్జా
- పలుచోట్ల కబ్జాదారులు కెనాల్ పూడ్చి అక్రమ కట్టడాలు
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు
- కాలువను పునరుద్ధరించాలని కోరుతున్న రైతులు
- కొత్త కలెక్టర్ గారైనా స్పందించాలని వేడుకోలు

వరంగల్ మహానగరంలో ఎస్సారెస్పీ డీబీఎం- 30 కెనాల్ కబ్జా కోరల్లో చిక్కుకుంది. ఖాళీ జాగ కనిపిస్తే పాగా వేసే కబ్జాదారులు చివరికి కాలువను సైతం వదలట్లేదు. భూ మాఫియా చెరలో బంధీయై వెంచర్లు, పాట్లుగా మారుతూ కాలువ కన్నీరు పెడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. సుమారు 14 ఎకరాలతో కూడిన 3.100 కిమీ ఈ కెనాల్ రోజురోజుకూ కుంచించుకుపోతూ కనుమరుగయ్యే దుస్థితి దాపురించింది. ఆయకట్టుకు సాగు నీరందించే ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, నగరం నడిబొడ్డున రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది. ఇరిగేషన్ అధికారుల అండతోనే కబ్జాదారులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కాలువను కాపాడాలని కోరుతూ రైతులు ఇరిగేషన్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌ను పలుమార్లు కలిసినా ఫలితం లేకుండా పోతుంది. ఆక్రమణదారులకు అధికారులు అండగా నిలుస్తున్నందునే చర్యలు లేవనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో ఎస్సారెస్పీ డీబీఎం- 30 కెనాల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

–అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

బిల్డింగ్ పైనుంచి కిందపడిన గురుకుల విద్యార్థిని

- విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డ ప్రిన్సిపాల్
- హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు
- విద్యార్థిని పరిస్థితి విషమం

03

కబ్జా చెరలో కాలువ !

- కనుమరుగవుతున్న ఎస్సారెస్పీ డీబీఎం- 30 కెనాల్
- నగరం నడిబొడ్డున రూ.కోట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణ
- ఆరేపల్లి శివారులో డెవలపర్స్ ఏకంగా 23 గుంటలు కబ్జా
- పలుచోట్ల కబ్జాదారులు కెనాల్ పూడ్చి అక్రమ కట్టడాలు
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు
- కాలువను పునరుద్ధరించాలని కోరుతున్న రైతులు
- కొత్త కలెక్టర్ గారైనా స్పందించాలని వేడుకోలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

వరంగల్ మహా నగరంలో ఎస్సారెస్పీ డీబీఎం– 30 కెనాల్ కబ్జా కోరల్లో చిక్కుకుంది. ఖాళీ జాగ కనిపిస్తే పాగా వేసే కబ్జాదారులు చివరికి కాలువను సైతం వదలట్లేదు. భూమాఫియా చెరలో బంధీయై వెంచర్లు, పాట్లుగా మారుతూ కాలువ కన్నీరు పెడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. సుమారు 14 ఎకరాలతో కూడిన 3.100 కిమీ ఈ కెనాల్ రోజురోజుకూ కుంచించుకుపోతూ కనుమరుగయ్యే దుస్థితి దాపురించింది. ఆయకట్టుకు సాగు నీరందించే ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, నగరం నడిబొడ్డున రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది. ఇరిగేషన్ అధికారుల అండతోనే కబ్జాదారులు యథేచ్‌గా ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కాలువను కాపాడాలని కోరుతూ రైతులు ఇరిగేషన్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌ను పలుమార్లు కలిసినా ఫలితం లేకుండా పోతుంది. ఆక్రమణదారులకు అధికారులు అండగా నిలుస్తున్నందునే చర్యలు లేవనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే భవిష్యత్‌లో ఎస్సారెస్పీ డీబీఎం– 30 కెనాల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

3.100 కిమీ పొడవు

పైడిపల్లి, ఆరెపల్లి, వంగపహాడ్ గ్రామాల్లో ఆయకట్టుకు సాగు నీరందించే లక్ష్యంతో 35 ఏండ్ల కింద అప్పటి ప్రభుత్వం కాకతీయ మెయిన్ కెనాల్ పై 232 కిమీ వద్ద వరంగల్ మండలం పైడిపల్లి శివారులో డీబీఎం 30 కాలువ నిర్మాణం చేపట్టింది. ఆరంభంలో 55 అడుగులు, ఆ తర్వాత 45 అడుగుల వెడల్పుతో 3.100 కిమీ పొడవు ఈ కెనాల్ నిర్మాణం జరిగింది. ఇందుకోసం ప్రభుత్వం పైడిపల్లి, ఆరెపల్లి, వంగపహాడ్ గ్రామాల్లో 14 ఎకరాల భూమిని సేకరించింది. ఫలితంగా భూ నిర్వాసితులైన రైతులకు పరిహారం ఇచ్చింది. నగరం రోజురోజుకూ విస్తరిస్తుండటంతో ఆక్రమణ వల్ల ఈ కాలువ క్రమేణా కనుమరుగవుతోంది. కెనాల్‌ను ఆనుకుని వెంచర్లు, పాట్లు, ఇండ్లు వెలుస్తుండటంతో కాలువ కుంచించుకుపోతోంది. కొన్ని చోట్ల పూడ్చివేత వల్ల కెనాల్ ఆనవాళ్లు కూడా లేవు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమణలకు పాల్పడుతుండటంతో ఇలా నామరూపాల్లేకుండా పోతోంది. ఇంత జరుగుతున్నా నీటి పారుదలశాఖ అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఇరిగేషన్ అధికారుల అండతోనే ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

రూ.కోట్ల విలువైన స్థలం కబ్జా

ఈ కెనాల్ ప్రాంతంలో గజానికి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు భూమి ధర పలుకుతుండటంతో రియల్ వ్యాపారులు కాలువ స్థలంపై కన్నేశారు. ఆరేపల్లి శివారులో కాలువను ఓ వెంచర్ నిర్వాహకులు 125 మీటర్ల పొడవున పూడ్చేశారు. తద్వారా సుమారు 23 గుంటల కాలువ స్థలాన్ని దర్జాగా కబ్జా చేశారు. 2016 నవంబర్ నెలలోనే ఇక్కడ ఈ పూడ్చివేత జరిగినట్లు గూగుల్ ద్వారా ఇరిగేషన్ ఇంజనీర్లు గుర్తించారని తెలిసింది. అన్యాక్రాంతమైన ఈ స్థలం విలువ అక్షరాలా రూ.కోట్లు. ఇలాగే కెనాల్ పొడవునా పలు చోట్ల వెంచర్లు, ప్లాట్లు, ఇండ్లు వెలిశాయి. దీంతో కెనాల్ స్థలంలో ప్రహరీ గోడలు, రహదారులు, ర్యాంప్ లు, డ్రెయిన్ల నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఈ కెనాల్ అక్కడక్కడ మాత్రమే కెనాల్ మాదిరిగా కాకుండా డ్రెయిన్ తరహాలో దర్శనమిస్తుందంటే పరిస్థితికి అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలో ఆయకట్టు రైతులు కొన్నేళ్లుగా పలుమార్లు ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కెనాల్ ను కొందరు పూడ్చివేసిన దరిమిలా పునరుద్ధాటించాలని, కాలువను ఆక్రమించిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, డీబీఎం 30 కాలువను కాపాడాలని కోరారు. అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఆక్రమణదారులతో అధికారులు అంటకాగుతుండం వల్లే చర్యలు తీసుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వంగపహాడ్ చెరువులోకి అవసరమైతే ఎస్సారెస్పీ నీటి విడుదలకు ప్రధాన ఆధారమైన కెనాల్ కనుమరుగు అవుతుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆనవాళ్లు లేకుండా పోతున్న డీబీఎం 30 కాలువను కాపాడాలని, ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సత్య శారద దేవి దీనిపై దృష్టి సారించాలని వేడుకుంటున్నారు.

మొక్కను నాటుతున్న మంత్రి కొండా సురేఖ

పచ్చదనం పెంపులో ప్రజలకు ప్రోత్సాహం

- రాష్ట్ర అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో వన మహోత్సవం
- మొక్కలు నాటిన మంత్రి, మేయర్, కలెక్టర్

అక్షర దర్బార్, వరంగల్: మన మహోత్సవంలో అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ పిలుపునిచ్చారు. వన మహోత్సవం వజ్రోత్సవంలో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ లోని లేబర్ కాలనీ ఈఎస్ ఐ ఆసుపత్రి ఆవరణలో గురువారం ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటింటికి నాటేందుకు మంత్రి మొక్కలను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. పచ్చదనం పెంచడంలో ప్రజలను ప్రోత్సహించి మొక్కలు నాటడంలో భాగ్య స్వాములు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వన మహోత్సవం వజ్రోత్సవ లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యం కాగా, జిల్లా లక్ష్యం 24 లక్షలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంలో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెదురు, మర్రి, చిందుగా నేరేడు, ఉసిరి, చింతా, వేప మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. రైతులకు శాండల్ వుడ్, వెదురు, ఈత ఆగ్రో ఫారెస్ట్రీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నేడు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.

- నిర్విరామమైన యజ్ఞం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వజ్రోత్సవం వనమహోత్సవం కార్యక్రమం గత 75 సంవత్సరాలుగా చేస్తున్నామని, ఇది ఒక నిర్విరామమైన యజ్ఞం అన్నారు. మొక్కల ప్రాముఖ్యత జీవన విధానం మా భారతీయ సంస్కృతిలో ఉందని, ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తూ వృక్ష సంపదను పెంచుతూ బయోడైవర్సిటీ పెంచుతూ, పర్యావరణ కాలుష్య సమస్యలు అధిగమిస్తూ సుఖంగా జీవనం సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మంత్రి , మేయర్, కలెక్టర్, డీఎఫ్ ఓ, కమిషనర్ అందరితో కలిసి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ తేజస్వి శిరీష్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి, మెప్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

డీజీపీకి బొద్దిరెడ్డి శుభాకాంక్షలు

అక్షర దర్బార్, హనుమకొండ: రాష్ట్ర డీజీపీగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జితేందర్ ను హనుమకొండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏఐసీసీ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురువారం కలిశారు. డీజీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన జితేందర్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంను కలిసిన కుడా చైర్మన్

అక్షర దర్బార్, హనుమకొండ: కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి గురువారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డిని కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సింగరేణి డైరెక్టర్ (పా) ఆదేశాల మేరకు గురువారం ఏరియాలోని కేటీకే 1వ గనిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

ప్రేమోన్మాది ఘాతుకం

- ప్రియురాలి కుటుంబంపై తల్వార్ తో దాడి
- స్పాట్ లోనే తల్లిదండ్రులు మృతి
- చికిత్స పొందుతున్న ప్రియురాలు, ఆమె సోదరుడు
- అర్ధరాత్రి ఉలిక్కిపడిన 16 చింతల తండ

అక్షర దర్బార్, నర్సంపేట/చెన్నారావుపేట : ప్రేమోన్మాది చేతిలో భార్యాభర్తలు ఇద్దరు దారుణ హత్యకు గురి కాగా ప్రియురాలు, ఆమె సోదరుడు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని 16 చింతల తండా గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ (40), సుగుణ (35) దంపతులకు కూతురు దీపిక, కుమారుడు మదన్ లాల్ ఉన్నారు. దీపిక ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కుమారుడు మదన్ లాల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరిది అతి నిరుపేద వ్యవసాయ కుటుంబం. కాగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు(బన్ని)తో దీపిక గత నవంబర్ నెలలో కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో కొన్ని రోజులకు ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. అంతేకాక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. అనేక మార్లు పెద్దమనుషుల మధ్య పంచాయతీలు కూడా నిర్వహించారు. పెద్ద మనుషులు ఒకరి జోలికి ఒకరు వెళ్లకుండా ఉండాలని తీర్మానాలు కూడా చేశారు. అప్పటి నుండి దీపిక కుటుంబంపై పగ పెంచుకున్న నాగరాజు బుధవారం అర్ధరాత్రి ప్రియురాలి కుటుంబంపై తల్వార్ తో దాడికి పాల్పడ్డాడు. ఆరు బయట నిద్రిస్తున్న ప్రియురాలు తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్, సుగుణపై తల్వార్ తో దాడికి పాల్పడ్డాడు. అడ్డువచ్చిన దీపిక ఆమె సోదరుడు మదన్ లాల్ పై కూడా దాడికి పాల్పడ్డాడు. దీంతో సుగుణ అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందాడు. దీపిక, సోదరుడు మదన్ లాల్ తీవ్రంగా గాయపడగా హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సీఐ చంద్రమోహన్ ఘటనపై ఆరా తీశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

పోలీసుల అదుపులో నిందితుడు...

దారుణ హత్యకు పాల్పడిన నిందితుడు మేకల నాగరాజు (బన్ని) పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. ద్విచక్ర వాహనంపై తండాకు వచ్చిన నిందితుడు నాగరాజు హత్యకు ఉపయోగించిన తల్వార్ ను గుండెంగ ప్రభుత్వ పాఠశాలలో వదిలి ఉదయం వరకు పాఠశాలలోనే నిద్రించాడని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తల్వార్ ను స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి తీసుకువెళ్లి విచారిస్తున్నట్లు సమాచారం.

అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ 16 చింతల తండ..

అర్ధరాత్రి వేళలో ప్రేమోన్మాది చేతిలో దంపతులు దారుణ హత్యకు గురికాగా ప్రియురాలు, ఆమె సోదరుడు తీవ్ర గాయాల పాలై ప్రాణాలతో బయటపడిన విషయం తెలియడంతో 16 చింతల తండ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అర్ధరాత్రి వేళలో జంట హత్యలతో తండావాసులు భయాందోళనకు గురయ్యారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని తండా వాసులు డిమాండ్ చేశారు.

కేసముద్రం ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల

బిల్డింగ్ పైనుంచి పడి
విద్యార్థినికి గాయాలు

- విషయం బయటకు రాకుండా దాచిపెట్టిన ప్రిన్సిపాల్...
- ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స
- విద్యార్థిని పరిస్థితి విషమం..
- కేసముద్రం ఎస్టీ బాలికల గురుకులంలో ఘటన

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలోని ఓ విద్యార్థిని బిల్డింగ్ పైనుంచి ప్రమాదవశాత్తు పడిపోయింది. విషయం బయటకు రాకుండా జాగ్రత్తబడ్డ ప్రిన్సిపాల్ తీవ్ర గాయాల పాలైన విద్యార్థినిని హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన బాలిక కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుంది.గత వారం రోజుల క్రితం సెలవుల కింద విద్యార్థిని తమ స్వగ్రామానికి వెళ్లింది. తిరిగి బుధవారం సాయంత్రం హాస్టల్లో చేరింది. అదే రోజు సాయంత్రం సుమారు నాలుగున్నర గంటల ప్రాం తంలో విద్యార్థిని గిరిజన బాలికల గురుకులంలోని ఒకటవ అంతస్తు పైనుండి కింద పడిపోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ కు హుటాహుటిన తరలించారు. ఆ విద్యార్థిని ప్రమాదవశాత్తు కింద పడిందా లేక..? భవనం పైనుంచి దూకిందా..? ఆ టైంలో ఉపాధ్యాయులు ఏం చేస్తున్నట్లు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గతంలో కూడా మెనూలో నిర్లక్ష్యం వహించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఉన్నటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ ఘటనతో ప్రిన్సిపాల్ పై వసతి గృహం నిర్వాహకులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యం పట్ల,విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా ఉన్నటువంటి అధ్యాపకులను ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. దీనిపై ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గమనార్హం. ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

చైర్మన్ బొట్టు రమేష్

గిరిజన బాలికల గురుకుల కళాశాలలోని విద్యార్థినికి ప్రమాదం జరగడం బాధాకరం. బాధిత విద్యార్థినికి సంబంధించిన వైద్య ఖర్చులు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులే భరించాలి. ఇంతటి ప్రమాదం జరిగితే విషయం బయటకు రాకుండా చేసిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థినిల భద్రత పట్ల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆయన కోరారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని పెంచాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణ అవసరం

సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : విద్యతో పాటు చక్కని క్రమశిక్షణ అలవర్చుకోవాలని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ.. విద్యార్థులు సోదర భావంతో, స్నేహపూర్వక వాతావరణంలో చదువులు కొనసాగించాలని అన్నారు. ర్యాగింగ్ భూతానికి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. బాధితులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక, న్యాయవాది మచ్చ వసంత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన యాగం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి, మంజూరునగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహిస్తున్న శ్రీ అష్టముఖ గండబేరుండా లక్ష్మీనారసింహ – సుదర్శన మహాయజ్ఞం మొదటి రోజు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

యాగంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

విద్యార్థులు, జర్నలిస్టులపై దాడిని ఖండిస్తున్నాం..

సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్వీ నాయకుడు కొమ్ముల శివ

అక్షర దర్బార్, పరకాల : ఓయూలో విద్యార్థులు, జర్నలిస్టులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ పేర్కొన్నారు. అసభ్య పదజాలంతో పోలీసులు విద్యార్థులపై దాడికి పాల్పడడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన రౌడీల పాలనగా మారిందని మండిపడ్డారు. మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా చేస్తున్నారని విమర్శించారు. మరోసారి విద్యార్థులపై జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్రంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మైలారం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, అరికెళ్ల దేవయ్య , బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు బెరుగు తరుణ్, గోపి, నాయకులు ఆరికిల్ల వెంకట్, తట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

చెత్తపాలైన చెత్త బుట్టలు..

- పట్టించుకోని పరకాల మున్సిపల్ అధికారులు
- లక్షల రూపాయల ప్రజా ధనం వృథా
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం
- చెత్త బుట్టలను వాడుకలోకి తీసుకురావాలని డిమాండ్

పిచ్చి చెట్ల మధ్యలో పడేసిన చెత్త బుట్టలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో చెత్త సేకరణకు మున్సిపల్ అధికారులు రూ.5 లక్షల వ్యయంతో 26 సెట్ల చెత్త బుట్టలను కొనుగోలు చేశారు. వాటి ద్వారా పట్టణంలోని పలు కాలనీల్లో ప్రజల నుంచి తడి, పొడి చెత్తను సేకరించే వారు. అలాంటి ఉపయోగకరమైన చెత్తబుట్టలను ప్రస్తుతం మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో చెత్తబుట్టలన్ని చెత్తలోకి వెళ్తున్నాయని పరకాల పట్టణవాసులు వాపోతున్నారు. లక్షలు వెచ్చించి కొన్న చెత్తబుట్టలను సక్రమంగా వినియోగించుకోకుండా మున్సిపాలిటీ సిబ్బంది వాటిని పక్కకు వేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెత్త బుట్టలు లేకపోవడంతో కాలనీవాసులు చెత్తను రోడ్డుపై పడేస్తూ పట్టణాన్ని అపరిశుభ్రంగా మారుస్తున్నారని అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంటున్నారు. ఇన్ని లక్షల వెచ్చించి చెత్తబుట్టలను ఎందుకు పట్టించుకోవడంలేదని మున్సిపాలిటీ కమిషనర్ ఎందుకు స్పందించడం లేదనేది ప్రజలకు అంతుచిక్కని విషయం. ఇప్పటికైనా తడి పొడి చెత్త బుట్టలను ఏర్పాటు చేసి పరకాల పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- సమీక్ష నిర్వహించిన స్పీకర్

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. బడ్జెట్ సమావేశాలను ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రైతు భరోసా విధివిధానాల ఖరారు కోసం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం జిల్లాలో పర్యటిస్తోంది. ఈ కమిటీ సేకరించిన వివరాలపై అసెంబ్లీలో చర్చించనున్నారు. అలాగే పూర్తి స్థాయి బడ్జెట్ ను కూడా అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. జాబ్ క్యాలెండర్ ను సైతం ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. అయితే.. గతంలో అసెంబ్లీ సమావేశా లు హాజరు కానీ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వచ్చే అసెంబ్లీ సమావేశాలకు తాను తప్పకుండా హాజరవుతానని ఇటీవల ప్రకటించా రు. మరి ఈ సమావేశాలు కేసీఆర్ హాజరవుతారా లేదా అనే ఆసక్తి నెలకొంది.

షార్ట్ సర్క్యూట్ తో రికార్డులు దగ్ధం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో విలువైన రికార్డులు దగ్ధమయ్యాయి. బుధవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. దగ్ధమైన వాటిలో కాళేశ్వరం మేడిగడ్డ, సింగరేణి, కేటీపీపీ భూ సేకరణకు సంబంధించి రికార్డులు ఉన్నట్లు సమాచారం.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు

గోడ పత్రికను ఆవిష్కరించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ సాయి సేవాదల్ ఆధ్వర్యంలో నిర్వహింబడే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 21న వరంగల్ ఎల్లంబజారు సాయి సేవాదల్ మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతాయని, ఈ సందర్భంగా ఇరవై నాలుగు గంటల అఖండ ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి ఏక నామ మహాజ్ఞం, షిరిడీలో మాదిరిగా నాలుగు హారతులు, 12 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం పల్లకీ ఉత్సవం జరుగనుందని, సాయి భక్తులు అధిక సంఖ్య హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి బాబా ఆశీస్సులు పొందాలని సాయి సేవాదళ్ అధ్యక్షుడు ఆరుట్ల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో రమేష్, రవీంద్ర చారి, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అకారణంగా నింద మోపి, వేధింపులకు గురిచేసి వ్యక్తి మరణానికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మృతదేహంతో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు గురువారం ధర్నా చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన జాటోత్ రాందాన్ నాయక్ (48) భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ రాందాన్ తో పరిచయం పెంచుకుని ఆయనను అడ్డు పెట్టుకుని కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురి దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు. ఈ క్రమంలో సదరు మహిళ తాను చేసిన తప్పిదాన్ని తప్పించుకోవడానికి తన అల్లుడిపై నింద మోపడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాందాన్ ఈ నెల 6న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. దీంతో న్యాయం చేయాలని కోరుతూ గురువారం కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. చట్టపరంగా న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.

ధర్నా చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

మంత్రి రాజనర్సింహాను కలిసిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, నర్సంపేట : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను బుధవారం సచివాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సంపేట నియోజకవర్గంలోని వైద్య శాఖలోని పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

యాదాద్రిని సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామిని వారిని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేసి, ఆశీర్వచనం చేశారు.

తొర్రూరు ఎస్సై, ఎమ్మెల్యే పీఏపై కేసు నమోదు చేయాలి

అక్షర దర్బార్,తొర్రూరు: అకారణంగా గిరిజన యువకుడిపై చేయి చేసుకున్న తొర్రూరు ఎస్సై, పాలకుర్తి ఎమ్మెల్యే పీఏపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని భోజ్యా తండాలో మాలోత్ సురేష్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ... తొర్రూరు మండలంలోని వెలికట్టకు చెందిన మాలోత్ సురేష్ బాబు నాయక్ విద్యార్థి ఉద్యమంలో, లంబాడి హక్కుల పోరాట సంఘంలో జిల్లా అధ్యక్షుడుగా పని చేస్తున్నాడని, ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో సురేష్ బాబు ఎమ్మెల్యే పీఏను సమస్యలపై ప్రశ్నించాడని, ఎమ్మెల్యే పీఏ నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఎస్సై ముందే తీవ్ర పదజాలంతో దుర్భషలాడారని, ఈ విషయంపై ఎస్సై సురేష్ బాబును పోలీస్ స్టేషన్ కు పిలిపించి దారుణంగా కొట్టాడని ఆయన ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఎస్సైని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.

రైతులకు అవగాహన సదస్సు

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని నారక్కపల్లి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు గురువారం జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్యాల సంస్థ ఆధ్వర్యంలో మిర్చి పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉపేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పంటల దిగుబడి పెరగాలంటే రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో సందీప్, శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, సుస్మిత, వెంకటేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుమన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ బర్త్ డే

స్వీట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, చల్ల నారాయణరెడ్డి, మాజీ అధ్యక్షుడు సిరిపురం శ్రీమన్నారాయణ, అడుప లక్ష్మీనారాయణ, ఐలయ్య యాదవ్, కొక్కు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మనోజ్, దుర్గం తిరుపతి, గోగుల రాజేష్, అజ్మీర వేణు నాయక్ పాల్గొన్నారు.